APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 08-03-2025 | సంపుటి : 15 | సంచిక : 226 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్ 2లో



తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ 2లో

## సీఎం కేసీఆర్!

- రేవంత్ పేరు మళ్లీ మర్చిపోయిన మంత్రి పొన్నం
- వైరా ఎమ్మెల్యే రాందాస్‌కు కూడా మరుపు
- సీఎం పేరు మర్చిన వీడియో వైరల్
- రేవంత్ రెడ్డికి ఘోర అవమానమని ట్రోల్ చేస్తోన్న సోషల్ మీడియా



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** వివిధ కార్యక్రమాలు, ప్రెస్ మీట్లలో సీఎం రేవంత్ పేరు మర్చిపోయిన ఘటనలు ఇటీవల తరచుగా చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే! తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం రేవంత్ రెడ్డి పేరును మర్చిపోయారు. విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దీంతో ఆ వీడియో వైరల్ గా మారింది. వైరా ఎమ్మెల్యే రాందాస్ కూడా

మిగతా 2వ పేజీలో...



## ప్రజల సమస్యలపై పోరాడుదాం!

- గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు
- ఎర్రవెల్లిలో పార్టీనేతలతో అత్యవసర సమావేశం
- కీలక అంశంగా ఎమ్మెల్సీస్థానాల భర్తీ గురించి కేసీఆర్ చర్చ
- ఏప్రిల్ 27న నిర్వహించనున్న బహిరంగ సభపై సమాలోచనలు
- భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :** రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటం చేద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్లచంద్రశేఖర్ రావు(కేసీఆర్) ఎర్రవెల్లిలోపార్టీనేతలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభపై చర్చించారని సమాచారం. ఈ సభ ద్వారా పార్టీబలాన్ని ప్రదర్శించడంతో పాటుకార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నాయకత్వం ఈ సభను భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించిందని వెల్లడించాయి.

**ఎమ్మెల్సీ స్థానాల భర్తీ గురించి..**

ఈ సమావేశంలో మరో కీలక

మిగతా 2వ పేజీలో...

## రేవంత్‌పై హైకమాండ్ సీరియస్

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపై ఆగ్రహం
- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టటంలో మంత్రులదే బాధ్యత
- అసెంబ్లీ సమావేశాల్లో బీసీ బిల్లు ఆమోదంతో అఖిలపక్షంతో ఢిల్లీకి!

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రూటు మార్చుతున్నారు. కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు దుష్ప్రచారాన్ని తిప్పికొట్టటంలో మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆదేశి స్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పైన తాజా మంత్రివర్గ భేటీ అధికారిక అజెండా తరువాత మంత్రులతో చర్చించారు. సమన్వయలేమి కారణంగానే ఓడిపోయి నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం పైన చేస్తున్న దుష్ప్రచారం సరైన రీతిలో తిప్పి కొట్టాలని మంత్రులకు నిర్దేశించారు. ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా నిర్ణయాలు అమలు చేయా లని డిసైడ్ అయ్యారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపై ఆగ్రహం**

ఎమ్మెల్సీ (గ్రాడ్యుయేట్స్, టీచర్ నియోజకవర్గాల్లో ఓటమి పైన సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసా రు. మంత్రిమండలి సమావేశంలో ఈ అంశం పైన ముఖ్యమంత్రి స్పందించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినాయకత్వం సీరియస్ గా ఉందనే విషయం సమావేశంలో చర్చకు వచ్చింది. దీంతో, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి పార్టీని బలోపేతం చేసుకోవటం తో పాటుగా క్షేత్ర స్థాయిలో బలపడటం పైన ఫోకస్ చేయాలని నిర్ణయించారు. జిల్లాల వారీగా రాజకీయ పరిస్థితులు పరిణామాల పై సమీక్షలు చేయాలని నిర్ణయించారు.

**దుష్ప్రచారాన్ని తిప్పికొట్టటంలో మంత్రులదే బాధ్యత**

ప్రభుత్వం పైన జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అందుకు అనుసరించాల్సిన వ్యూహాలు,

మిగతా 2వ పేజీలో...



## సీఎం రేవంత్ ఆప్తుడికి ఎమ్మెల్సీ

- అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి మంత్రాంగం
- కుసుమ కుమార్‌కు సీటు ఖాయం
- పార్టీ కోసం పని చేసిన వాడిగా ప్రాధాన్యత
- మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీకి అవకాశం
- రేసులో ఎంబీసీల నుంచి అంజన్‌కుమార్, చరణ్ కౌశిక్
- విజయశాంతి పార్టీ చీఫ్ ఖర్గేతో సమావేశం
- జగ్గారెడ్డి ఢిల్లీలో తిష్ట, పదవి కోసం రాలేదని ముక్తాయింపు

2లో

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక

మిగతా 2వ పేజీలో...

## దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించేందుకు కుట్రలు

- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్ష తీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన

మిగతా 2వ పేజీలో...



## తులం బంగారం లేటైంది!

- ప్రతి హామీనీ తప్పకుండా నెరవేరుస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు
- వచ్చేవారం నుంచి నియోజవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం

2లో

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు
- మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క



**హైదరాబాద్ - నీలగిరివార్త :** మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడాలోని

మిగతా 2వ పేజీలో...




## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి


- ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2లో

## ఏప్రిల్ లోగా బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక: లక్ష్మణ్

2లో

## డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ!

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు ఓకే
- ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం
- ఎపి కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



**అమరావతి- నీలగిరివార్త :** డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు సైతం ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు ఆమోదం ఇచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం, అజెండాలోని 14 అంశాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యంగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో డీపీవోలకు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పు చేర్పుల నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేడర్ రేషనలైజేషన్ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ.. పౌరసేవలు నేరుగా

మిగతా 2వ పేజీలో...



## ఏపీలో ఉన్నప్పటి కష్టాలు మళ్లీ మొదలు

- మండుటెండలు రాకముందే.. నీటికష్టాలు
- తాగునీటి కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ విఫలం
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శల పర్వం
- కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా?
- ఇంత మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదు

ఉమ్మడి రాష్ట్రంలో తాండవించిన మంచినీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు అన్నారు.

2లో

## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

**ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్–1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్–1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్–2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్–3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఫైనల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్–1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్–2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్–3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

## ఏప్రిల్ లోగా బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక: లక్ష్మణ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఏప్రిల్ లోపు భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పూర్తవుతుందని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అనేది గత చరిత్ర అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా భాజపా ఎదిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులను పోటీలో పెట్టిన ఏకైక పార్టీ తమదని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారాసకు అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసగించిందని విమర్శించారు. ప్రజలను ఆర్థికంగా శక్తిమంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు.

## ప్రజల సమస్యలపై పోరాడుదాం!

మొదటిపేజీ తరువాయి..
అంశం గా ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల భర్తీ గురించి కేసీఆర్ చర్చించారు. అభ్యర్థుల ఎంపిక, వారి విజయ అవకాశాలు వంటి విషయాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ కేడర్‌ను మరింత బలోపేతం చేసేందుకు పార్టీ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.తాజా రాజకీయ పరిస్థితులదృష్ట్యా,పార్టీ వ్యూహాలను పునఃసమీక్షించి ముందుకు వెళ్లేలా కేసీఆర్ ప్రత్యేక మార్గదర్శకాలు అందించినట్లు సమాచారం. తెలంగాణలో ఇటీవల జరిగిన రాజకీయపరిణామాలు, బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాల విమర్శలు, అధికార పార్టీ చర్యలపైఈ సమావేశంలోప్రగాఢంగా చర్చ జరిగింది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు అధిష్టానం కొత్త వ్యూహాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. పార్టీ శ్రేణులను సమీకరించడానికి, కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని కలిగించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలులోకి తేనున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లుతెలుస్తోంది. పార్టీబలోపేతం కోసం కొత్త కార్యక్రమాలనుప్రారంభం చేసేందుకు, మళ్లీ ప్రజల మద్దతు పొందేందుకు కేసీఆర్ ప్రత్యేకచర్యలు తీసుకునేయోచనలో ఉన్నారు. ఏప్రిల్ 27న జరిగే బహిరంగ సభ, పార్టీ భవిష్యత్ రాజకీయ దిశను నిర్ధారించడంలో కీలకంగా మారనుంది. రానున్న రోజులలో బీఆర్ ఎస్ మరింత దూకుడుగా రాజకీయాలు సాగించే అవకాశంఉండటంతో,ఈ సమావేశం లో తీసుకున్న నిర్ణయాలు ఎలా ప్రభావితంచేస్తాయో?చూడాల్సి ఉందని రాజకీయపరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి..
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం” అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించేందుకు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..
240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధవ–ువుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్ల డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. ‘ఇండియా టుడే‘ మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# తులం బంగారం లేటైంది!

- ప్రతి హామీనీ తప్పకుండా నెరవేరుస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- వచ్చేవారం నుంచి నియోజవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం




**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇళ్లు నియోజవర్గానికి 3500 కేటాయింపు అర్హులందరికీ అందేలా చూస్తాం! చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తులం బంగారం ఇవ్వడం లేట్ అయ్యిందని, అయినా ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి పొంగులేటీ శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం! అని చెప్పారు. శుక్రవారం పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని, అయినా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం ఆలస్యమవుతుంది అన్నారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించినట్లు మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇళ్లు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలన లో అర్హులందరికీ ఇళ్లు మంజూరవుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందన్నారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం అన్నారు.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# ఏపీలో ఉన్నప్పటి కష్టాలు మళ్లీ మొదలు

- మండుటెండలు రాకముందే.. నీటికష్టాలు
- తాగునీటి కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ విఫలం
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శల పర్వం
- కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా?
- ఇంత మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదు



**సిద్దిపేట- నీలగిరివార్త :**
ఉమ్మడి రాష్ట్రంలో తాండవించిన మంచినీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ తాగునీటి కష్టాలపై హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం చింతకర్ర గ్రామ గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నామని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వేసవి వేళ మారుమూల ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా బిందెలు మోస్తూ, వాగులు, వ్యవసాయ బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితిని కల్పించింది. పథకాలు అమలులో వైఫల్యం.. పరిపాలనలో వైఫల్యం.. చివరకు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా..?**

**హైదరాబాద్:** కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళు_న్నా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లుండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. “బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం” అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# సీఎం రేవంత్ ఆప్తుడికి ఎమ్మెల్సీ

- అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి మంత్రాంగం
- కుసుమ కుమార్‌కు సీటు ఖాయం
- పార్టీ కోసం పని చేసిన వాడిగా ప్రాధాన్యత
- మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీకి అవకాశం
- రేసులో ఎంబీసీలనుంచి అంజన్‌కుమార్, చరణ్ కౌశిక్
- విజయశాంతి పార్టీ చీఫ్ ఖర్గేతో సమావేశం
- జగ్గారెడ్డి ఢిల్లీలో తిష్ట, పదవి కోసం రాలేదని ముక్తాయింపు




**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థుల పై దాదాపు స్పష్టత వస్తోంది. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అయిదు స్థానాలకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క స్థానం దక్కనుంది. కాంగ్రెస్ మిత్రపక్షంగా సీపీఐ కు ఒక సీటు కేటాయించనున్న విశయం తెలిసిందే!మిగిలిన మూడు స్థానాల్లో రేవంత్ సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక పైన హైకమాండ్ తో చర్చలు చేస్తున్నారు. అందులో భాగంగా రేవంత్ ఆప్తుడు కుసుమ కుమార్ కు సీటు ఖాయమైనట్లు సమాచారం. అదే విధంగా మరో రెండు స్థానాల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో రేవంత్ రెడ్డి మంత్రాంగం**


ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక కోసం సామాజిక సమీకరణాల ఆధారంగా చర్చలు జరుగుతున్నాయి. 10వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనుంది. దీంతో, ఈ రోజే అభ్యర్థులను కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో అద్దంకి దయాకర్ మాల సామాజిక వర్గ నేతకు మొదటి ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తున్నారు. రేవంత్ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. అయితే, సామాజిక సమీకరణాల ఆధారంగా ఇప్పుడు అవకాశం దక్కకుంటే రాజ్యసభకు పంపే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఎంబీసీల నుంచి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్ రేసులో ఉన్నారు.

**పార్టీ కోసం పని చేసిన వాడిగా కుసుమ కుమార్‌కు ప్రాధాన్యత**

పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ నూతన ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ మిత్రుడు కుసుమ కుమార్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం భట్టితో పాటుగా మంత్రి ఉత్తమ్ సైతం కుసుమ కుమార్ కు మద్దతు ఇస్తున్నారు. గత 30 ఏళ్ల కాలంగా కాంగ్రెస్ లో ఉన్న నేత కావటంతో ఇప్పుడు ఎమ్మెల్సీగా అవకా శం ఇవ్వాలనే ప్రతిపాదనకు దాదాపు ఆమోద ముద్ర పడినట్లు తెలుస్తోంది ఇక త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికలు కూడా జరుగుతాయన్న ప్రచారం ఉండటంతో హైదరాబాదులో దాదాపుగా 5 లక్షల మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటంతో కుసుమకుమార్ ఎంపిక కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కొన్ని నెలల క్రితం కమ్మ గ్లోబల్ ఫోరమ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డిని కూడా కుసుమకుమార్ ఆహ్వానించారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి వివాదం నడుస్తున్న నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి సీటు కేటాయించాలన్న అభిప్రాయాన్ని మరి కొందరు పార్టీ ముఖ్యులు తెరపైకి తెచ్చారు. తుది జాబితాలోమాదిగ సామాజిక వర్గం నుంచి ప్రధానంగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ రేసులో తొలి వరుస లో ఉన్నారు. మైనార్టీ కోటాలో మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ఖాయం చేసే అవకాశం కనిపిస్తోంది. పోటీలో ఫిరోజ్ ఖాన్, ఖమ్మం నేత జావెద్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. సీనియర్ నేత జగ్గారెడ్డి ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. తాను పదవి కోసం రాలేదని జగ్గారెడ్డి చెబు తున్నారు. అటు విజయశాంతి పార్టీ చీఫ్ ఖర్గేతో సమావేశం అయ్యారు. ఈ రాత్రికి ఢిల్లీ నుంచి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ తిరిగి రేపు సాయంత్రం ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. నామినేషన్ల గడువు ముగుస్తుండంతో ఈ రోజు ఎమ్మెల్సీ అభ్యర్థుల పైన నిర్ణయం ఖాయంగా కనిపిస్తోంది. ఉత్కంఠ కొనసాగుతున్న ఆశావహుల్లో ఎవరెవరికి ఎమ్మెల్సీ టిక్కెట్ లు లభిస్తాయన్నది వేచిచూడాల్సి ఉందని రాజకీయపరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

**అమెరికా నుంచి వేరే దేశానికి వెళ్లిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్**



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్- నీలగిరివార్త :**




తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

## సీఎంకేసీఆర్!

మొదటిపేజీ తరువాయి..
ఈ రోజే సీఎం రేవంత్ పేరును మర్చిపోయారు. ఓ సభలో ప్రసంగిస్తూ సీఎం శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు అంటూ ఆయన తడబడ్డారు. దీంతో ఈ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**రేవంత్ రెడ్డికి ఘోర అవమానం**

బీఆర్ఎస్ అభిమానులతో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా టీం ఈ వీడియోలను విస్తృతంగా షేర్ చేస్తోంది. రేవంత్ రెడ్డికి ఘోర అవమానం అంటూ ట్రోల్ చేస్తోంది. ఇటీవల గచ్చిబౌలిలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్న ఓ అధికారిక కార్యక్రమంలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. తెలంగాణ సీఎం అంటూ రేవంత్ రెడ్డి పేరును మర్చిపోయారు యాంకర్. అల్లు అర్జున్ సైతం సీఎం రేవంత్ పేరును మర్చిపోయిన విమర్శల పాలైన విషయం తెలిసిందే. తెలుగు మహాసభల్లో యాంకర్ గా వ్యవహరించిన నటుడు బాలాదిత్య సైతం రేవంత్ రెడ్డి పేరును మర్చిపోయి విమర్శలు మూటగట్టుకున్నారు.

## రేవంత్‌పై హైకమాండ్ సీరియస్

మొదటిపేజీ తరువాయి..
అవలంబించాల్సిన విధానాల పైన మంత్రులు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని సీఎంసూచించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. ఈ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగానే నిర్ణయాలు ఉండాలని డిసైడ్ అయ్యారు. పెండింగ్ బిల్లుల చెల్లింపు పైనా చర్చ చేసినట్లు తెలుస్తోంది. ఇక కేంద్రం జనాభా ప్రాతిపదికన లోక్ సభ నియోజక వర్గాల పునర్విభజన దిశగా ఆలోచన చేస్తుందనే అంశం పైన ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశం పైన అఖిల పక్ష సమావేశాలు నిర్వహించాలని దక్షిణాది రాష్ట్రాల నేతలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

**బీసీ బిల్లు ఆమోదంతో అఖిలపక్షంతో ఢిల్లీకి!**

ఈ నెల 12 నుంచి ప్రారంభమవ నున్న అసెంబ్లీ చర్చించిమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని నిర్ణయించారు. ఈ చట్టాలను ఆమోదించాలని కోరుతూ పార్లమెంట్ కు పంపాలని డిసైడ్ అయ్యారు. 50 శాతం రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీం తీర్పును మరోసారి పరిశీలించి సడలింపుకు ఉన్న అవకాశాలపై కేంద్రంతో చర్చించనున్నారు. కేంద్రం ఆమోదించకపోతే అఖిల పక్షంతో కలిసి ఢిల్లీ వెళ్లాలనే ఆలోచన చేస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం పైన ఒక కమిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ అంశంపైన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం కేంద్రానికి పంపాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

మొదటిపేజీ తరువాయి..
మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014–2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కూడా బీఆర్ ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని పేర్కొన్నారు.

## డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ!

మొదటిపేజీ తరువాయి..
ప్రజలకు అందేలా చూసేలా కేడర్ లో మార్పు చేర్పులకు నిర్ణయం తీసుకున్నారు.. ఇక, ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు 2025పై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..మరోవైపు, కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుపై వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. సెంట్రల్ పూల్ లో 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం కేబినెట్ కు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు సమర్పించగా.. వాటికి ఆమోదముద్ర వేసింది.. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణం కోసం ఉచితంగా 27 ఎకరాల భూమి కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. మరోవైపు, రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఉచితంగా 10 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గీతకులాలకు కేటాయించిన 335 మద్యం దుకాణాల్లో నాలుగు దుకాణాల్ని సొండి కులాల వారికి కేటాయిస్తూ చేసిన సవరణను ఆమోదించింది కేబినెట్ . 2024–29 ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల ఉచిత భూ కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. రాజమహేంద్రవరం పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపులు కేటాయింపునకు ఆమోదం దక్కింది. 2024–29 టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం

8-3-2025





## వెలుగొండ ప్రాజెక్ట్ పై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి: సిపిఎం నాయకులు




**నీలగిరి వార్త మార్కాపురం టౌన్ :**
పట్టణంలోని స్థానిక కోర్టు సెంటర్ కూడలి దగ్గర సిపిఎం నాయకులు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్చి 8 వ తేదీన శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మార్కాపురం వస్తున్న సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పశ్చిమ ప్రకాశం ప్రాంతం వరప్రదాయని వెలుగొండ ప్రాజెక్ట్ కు ఈ బడ్జెట్ లోనే సరి పడ నిధులు కేటాయించి, నిర్వాసితులకు ఆర్ %డ% ఆర్ ప్యాకేజి ని చెల్లించాలని,ఆగిన ప్రాజెక్ట్ పనులను వెంటనే ప్రారంభించాలని, మెడికల్ కళాశాలను ప్రయివేట్ భాగస్వామ్యం తో కాకుండా ప్రభుత్వమే నడపాలని, మార్కాపురం కేంద్రంగా జిల్లాను ప్రకటించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ లైన ఈ అంశాలను నెరవేర్చాలని, పశ్చిమ ప్రాంతం పై ముఖ్యమంత్రి, ప్రభుత్వం నిర్లక్ష వైఖరిని వీడాలని నినాదాలు చేసారు.

## ఫోన్ టాపింగ్ కేసులో కొత్త ట్విస్ట్

### అమెరికా నుండి వేరే దేశానికి ప్రభాకర్ రావు.. శ్రవణ్ రావు..





**కూకట్ పల్లి మార్చి 7 నీలగిరి వార్త**
సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు శ్రవణ్ రావు గురించి తెలంగాణ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడానికి విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. కానీ ఇప్పటివరకు ప్రభాకర్ రావు శ్రవణ్ రావు అమెరికాలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులకు వారు అమెరికా వదిలి వేరే దేశం వెళ్లినట్లు సమాచారం అందిందని పోలీస్ వర్గాలు తెలిపాయి. వీరిద్దరిని విచారిస్తే ఎన్నో విషయాలు బయటకు వస్తాయని హైదరాబాద్ పోలీసులు భావిస్తున్నారు. వారికి రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయడానికి కావలసిన ప్రక్రియ సిఐడి ఎప్పుడో పూర్తి చేసింది. కానీ ఇప్పటివరకు అరెస్టులో జాప్యం కావడం వల్ల వారు అమెరికా వదిలి వేరే దేశానికి వెళ్లినట్లు సమాచారం. ఇప్పుడు వారికి రెడ్ కార్నర్ నోటిస్ జారీ కాగానే వాళ్ళు ఎక్కడ ఉన్నా దొరికిపోతారని హైదరాబాద్ పోలీస్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

## సుమన్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసిన వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్



**కూకట్ పల్లి మార్చి 7 నీలగిరి వార్త**
ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన ఎం ఆర్ పి ఎస్ ఆత్మకూరు మండల వైస్ ప్రెసిడెంట్ శివసాయి అంబులెన్స్ , ట్రావెల్స్ చైర్మన్ ఓరుగల్లు ప్రైవేట్ అంబులెన్స్ వెల్ఫేర్ సొసైటీ యూనియన్ సూపర్ వైజర్ ప్రజా సేవకుడు సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్ తన తమ్ముడు కీర్తిశేషులు కలకోట్ల సుమన్ జన్మదిన సందర్భంగా దుగ్గొండి మండలం బంధంపల్లె గ్రామ నిరుపేద కుటుంబం కోడెపాక భాస్కర్ కుమారుడు పరుద్ అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించిన సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్ తన తమ్ముడు సుమన్ జన్మదిన సందర్భంగా రూ 20 వేల ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. సుమన్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండదండగా ముందు సాగుతున్న సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్ ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు మేధావులు ప్రశంసిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో 21 పోలీస్ ఐపిఎస్‌ల బదిలీ

### అడిషనల్ డీజీ ఇద్దరు ఐజి ఇద్దరు డిఐజీలు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**కూకట్ పల్లి మార్చి 7 నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ లను అధికారులు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ ఇద్దరు ఐజీలు ఇద్దరు డిఐజిలు ఉన్నారు. బదిలీ అయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వరంగల్ సిపిగా సన్ ప్రీత్ సింగ్ నిజామాబాద్ సిపిగా సాయి చైతన్య రామగుండ సిపిగా అంబర్ కిషోర్ జా ఇంటిలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ భువనగిరి డిసిపిగా ఆకాంక్ష యాదవ్ మహిళా భద్రత విభాగం ఎస్పీగా చేతన నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్ రాజన్న సిరిసిల్ల ఎస్పీగా జిఎం బాబాసాహెబ్ వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్ మంచిర్యాల డిసిపి గా భాస్కర్ సూర్యాపేట ఎస్పీ గా నరసింహ హైదరాబాద్ సెంట్రల్ జోన్ డిసిపి గా శిల్పవల్లి ఎస్ఐబి ఎస్పీగా సాయి శేఖర్ పెద్దపల్లి డిసిపి గా కరుణాకర్ సిఐడి విభాగం ఎస్పీగా రవీందర్ లను నియమిస్తూ డిజిపి జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## గాజీనగర్ తండాలో ప్రారంభమైన నవ్ నగ్రి (హెూళీ) సంబరాలు

**వద్య తండా కారోబార్ తండా గుడి తండ ఈనెల 7 నుండి ప్రారంభం**

**తరతరాల గిరిజన హెూలీ పండగ**

**ఈనెల 7 నుండి ప్రారంభమై 16న హెూలీ సంబరాలు**

**ఎనిమిది తండాలతో పదివేల జనాభాతో జరగబోతున్న హెూలీ**

**తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక తండాలు ఏకీకృతం చేస్తూ జరిపే హెూలీ**

**హైందవ సాంప్రదాయ లతో పండగ సంబరాలు**

**గిరిజన బంధువులకు ఆహ్వానం**

**కీర్తిశేషులు నేనావత్ లోక్యా నాయక్ స్మృతిలో హెూలీ కొనసాగింపు**

**విజయవంతం చేయాలని కోరిన**



**బిఎస్ఎన్ఎల్ నల్గొండ. డి. ఈ కారోబార్ నేనావత్ జీవన్ నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**
కీర్తిశేషులు నేనావత్ లోక్య నాయక్ స్మృతితో అనాదిగా తరతరాలుగా జరిపేటటువంటి గిరిజన సాంప్రదాయ హెూలీ సంబరాలు ఈనెల 7,నుండి ప్రారంభమై 15 కామెడీతో పూర్తవుతుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలంలోగల కారోబార్ తండా గుడి తండా వద్య తండాలతోపాటు దాని చుట్టుపక్కలఉన్న తండాలతో కలిసి పది వేల మందితో అత్యంత వైభవంగా హెూలీని నిర్వ హించనున్నట్లు నేనావత్ జీవన్ తెలిపారు. తెలంగాణలోనే అత్యధిక తండాలను ఏకీకృతం చేస్తూ హైందవ గిరిజన సాం ప్రదా యా



లతో జరిగేటువంటి పండగను పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులు సైతం హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. నేటినుండి గ్రామ పెద్దలు మాన్యాబావోజీ సేవ్యా బావోజీ కరోబార్జీవన్మోహన్దావోపాల్గొంటారనివారు తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లా డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

ఆర్ట్స్ %డ% సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి హాజరై మాట్లాడుతూ తన అభివృద్ధికి తన అమ్మమ్మ, అమ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవితంలో మహిళ పాత్ర వెలకట్టలేనిదని, తల్లి పాత్రను తమ జీవితానికి అన్వయించుకుని సంక్షిప్తంగా తెలిపారు. విమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్రీవల్లి మాట్లాడుతూ జీవితంలో వచ్చే సమస్యలను భూతద్దంలో చూడకుండా, చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి సమస్యను అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు. ఉపన్యాస, పోస్టర్ మేకింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిష్టయ్య, అకాడమిక్




కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ ఏ. జయప్రకాష్, ఎన్సిసి కోఆర్డినేటర్ సుధాకర్ మహిళా అధ్యాపకులు జి. మానస, శారద, రాజశ్రీ, శ్రీలత, ఫర్హీన్ ఫాతిమా, ఆఫ్రిన్ ఫాతిమా, ఉమారాణి, శ్రీలత, స్వాతి, కవిత,




శ్రీలత, తబస్సుమ్, మీరాబాయి, వెన్నెల, గౌతమి రమణ, సత్య శ్రీ, భాగ్యలక్ష్మి, లత, వసంత, అధ్యాపకులు ఎన్. రాములు, హిందీ ఆచార్యులు, డాక్టర్ జి. శ్రీనివాసరావు, డాక్టర్ రాజ్ గంభీర్, కె.శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరచడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మార్చి 8 స అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొట్టమొదట మార్చి 8, 1977 స అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటీ పడావో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఐడిఓసి హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరు కావడం జరిగింది ఈ మహిళా దినోత్సవ థీమ్ స్త్రీ యొక్క పురోగతి గురించి, మహిళలు ఇంట్లో, బయట కూడా




అన్ని రంగాల్లో ముందున్నారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విద్యార్థులకు, జిల్లాస్థాయి డిగ్రీ ప్రథమ స్థాయి సాధించిన విద్యార్థులకు, కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలకి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వివిధ శాఖలు డి డబ్ల్యు ఓ ఆఫీస్, ఐసిపిఎస్, సఖి, అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ హెల్పర్స్ మహిళా ఉద్యోగిని లకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానోత్సవం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని



శాఖల మహిళా ఉద్యోగినిలు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, ఎన్జీవోస్, ట్రాం జెండర్స్ 400 మంది మహిళలకి పైగా హాజరు కావడం జరిగింది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, జడ్జి నాగరాణి మాట్లాడుతూ, మహిళలు వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మహిళలను శాలువా, మెమొంటో లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని స్రవంతి, ఐసిడిఎస్ సిబ్బంది, సి.డి.పి.ఒ.లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నా భర్త దేవుడు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతుంది: సింగర్ కల్పన

**కూకట్ పల్లి మార్చి 7 నీలగిరి వార్త**
రెండు రోజుల క్రితం అధిక మోతాదులో నిద్ర మాత్రలు మింగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగర్ కల్పన ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె భర్తపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతుందని నా భర్త దేవుడని ఆ ప్రచారాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేస్తూ వీడియో విడుదల చేశారు. తమ కుటుంబంలో ఎటువంటి విభేదాలు లేవని భర్త ప్రసాద్ వల్లే నేను ఇప్పుడు బతికి ఉన్నానని కేవలం ఒత్తిడితో నిద్ర పట్టకపోవడంతో నిద్ర మాత్రం వేసుకున్నానని ఆమె చెప్పారు. త్వరలో మళ్లీ పాటలతో మీ ముందుకు వస్తానని అన్నారు. పోలీసులు మీడియా సహకరించిన అందరికీ కల్పన ధన్యవాదాలు చెప్పారు. నేను నా భర్త సంతోషంగానే ఉన్నామని నేను 45 సంవత్సరాల ఈ వయసులో పీహెచ్ డీ ఎల్ఎల్ బి చేస్తున్నానంటే అది పూర్తిగా నా భర్త సహకారం వళ్ళనే జరుగుతుందని ఆమె అన్నారు. ఆయనతో నాకు ఎటువంటి మన స్పర్ధలు లేవని మా కుటుంబం చాలా అన్యోన్యంగా ఉందని వృత్తి పరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదని దానికోసం చికిత్స తీసుకుంటున్నాను టాబ్లెట్ ఓవర్ డోస్ తీసుకోవడం వల్లే స్పృహతప్పి పడిపోయానని నా భర్త సరైన సమయంలో స్పందించడం కాలనీవాసులు పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడం వల్ల మీ ముందు ఉన్నాను. నా జీవితానికి బెస్ట్ గిఫ్ట్ నా భర్త అంటూ కల్పన వీడియోలో పేర్కొన్నారు. కాగా సింగర్ కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని హెూలిస్టిక్ వైద్యులు తెలిపారు.



అపస్మారక స్థితిలో ఆసుపత్రికి వచ్చిన కల్పనను మొదట పొట్ట మొత్తం శుభ్రం చేయడంతో పాటు శరీరంలోని ఇన్ఫెక్షన్ మొత్తం తొలగించామని ప్రస్తుతం ఆమె కృత్రిమంగా ఆక్సిజన్ అందిస్తున్నామన్నారు. పరిస్థితి మరింత మెరుగుపడితే శనివారం డిశ్చార్జ్ చేస్తామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి పాలసీ 2025 గురించి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క



**కూకట్ పల్లి మార్చి 7 నీలగిరి వార్త**
శనివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగే సందర్భంగా ఇందిరా మహిళా శక్తి పాలసీ 2025 మంత్రి సీతక్క ఆవిష్కరించనున్నారు సభ విజయవంతానికి మంత్రి సీతక్క జిల్లా అధికారులతో సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సమావేశంలో పి.ఆర్.ఆర్.డి సెక్రటరీ లోకేష్ కుమార్ ఎస్ ఈ ఆర్ పి సీఈవో దివ్య దేవరాజన్ పి.ఆర్.ఆర్.డి డైరెక్టర్ సుజనా తదితర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## కుచన్ పల్లిలో కోటి రూపాయలతో 5 ఎంవిఏ. విద్యుత్ పవర్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు

### వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

### విద్యుత్ శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 07: వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు. కుచన్ పల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో కోటి రూపాయలతో కొత్త పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఛార్జింగ్ చేసి ప్రారంభించిన అధికారులు మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా హవేలీ ఘనపూర్ మండలంలోని కుచన్ ఫల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో కోటి రూపాయలతో నూతనంగా మంజూరైన 5 ఎంవీఏ విద్యుత్తు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పీటీఆర్)ను చీఫ్ ఇంజనీర్ బాలస్వామి,జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ,డీఈ చాంద్‌పాషా,ఏడీఈ మోహన్‌బాబు, వినోద్ కుమార్ ఏ ఈ ల ఆధ్వర్యంలో ఛార్జి చేసి ప్రారంభించారు.అలాగే నాగపూర్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా 11 కేవి సుల్తాన్ పూర్,ఫరీద్ పూర్ 20 లక్షల రూపాయలతో అధికారులు ప్రారంభించారు.ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నిమిషం పాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా తమ అధికారులు,సిబ్బంది ఎంతో సమన్వయంతో తమ బాధ్యతలను, విధులను నిర్వహిస్తున్నారని వేసవి కాలం పూర్తయ్యే వరకు కూడా ఇదే తరహాలో వారి సేవలుం టాయని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయడం అభివనందనీయమన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు రాణించాలి, మహిళలకు అవకాశాలు ఇద్దాం

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్




మెదక్ జిల్లా బ్యూరో: మార్చి 7: స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు రాణించాలి. %ఓ%నామినేటెడ్ పదవుల్లో అవకాశాలిస్తాం.మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్ స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు రాణించాలని నామినేటెడ్ పదవుల్లో మహిళలకు సముచిత అవకాశాలు కల్పిస్తామని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ తెలియజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని ఆధ్వర్యంలో మెదక్ పట్టణ కేంద్రములోని ద్వారకా గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, స్టాఫ్ నర్స్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం అంజలీయాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ఎక్కడ పోటీ చేసిన వారికి సపోర్ట్ చేస్తామన్నారు.మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.మార్చి8వ తేదీన రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా హైదరాబాద్‌లో మహిళా దినోత్సవ వేడుకలు జరుపుతుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ఐదు వందలకే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్ళు,ఆరోగ్య శ్రీ, డ్వాక్రా రుణాలు వంట ఎన్నో సంక్షేమ పథకాలను రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతుంద న్నారు. త్వరలోనే జిల్లాలో మహిళా కాంగ్రెస్ కమిటీలు వేస్తామని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, సోషల్ సర్వీస్ చేయడంలో ముందున్నరన్నారు.తమ ట్యాలెంట్‌తో మహిళలు ముందుకు సాగాలన్నారు. ఆడది అంటే మహాశక్తి అని, అమ్మలేనిదే జీవం లేదన్నారు. కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని, మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, మాజీ ఎంపిపి అరుణ మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి సులోచన, గోదల జ్యోతి, జిల్లా నాయకులు హరిత నర్సింగ్ రావు,స్వరూప తదితరులు ఉన్నారు.

## మూడు నెలలుగా రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్న రైతాంగం

### మామిళ్ల ఆంజనేయులు

### మెదక్ పట్టణ కన్వీనర్ బి ఆర్ ఎస్ నాయకులు



గతంలో రెండు సంవత్సరాలు కరోనాతో ఆర్థిక సంక్షోభంలో ప్రపంచమే విలవిలలాడుతున్న సమయంలో కూడా అలాంటి కష్ట కాలంలో కూడా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకోనీ ఒక్క రోజు కూడా రైతులు రైతు భరోసా కోసం ఎదురు చూడకుండా రైతులను ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం వర్షాకాలంలో రైతు భరోసాను రైతుల ఖాతాలో వేయకుండా ఎగగొట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలుగా యాసంగి పంటలు వేసి ఎదురుచూస్తున్న రైతులకు ఇప్పటివరకు కేవలం మూడు ఎకరాలకు మాత్రమే రైతు భరోసా వేసి చితికిల పడిపోవడం సిగ్గుచేటు.రైతులు రోజు రైతు భరోసా కోసం తమ ఫోన్లో టంగ్ టంగ్ మెసేజ్ శబ్దం కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి మంత్రులు రైతులను చేతకాని మాటలతో ఈ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసింది. ఈ ప్రభుత్వంపై రైతాంగం తీవ్రమైన ఆగ్రహంతో ఉంది. రైతు భరోసా పూర్తిస్థాయిలో వేయకుంటే రైతాంగం గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులపై తిరగబడతారని బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిస్తుంది. తక్షణమే ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతు భరోసాను వేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.గత వానకాలం రైతు భరోసాను కూడా రైతులకు తమ ఖాతాల్లో వేయాలని హెచ్చరిస్తున్నాం అని ఆయన అన్నారు.లేకుంటే మరో రైతాంగ ఉద్యమానికి రైతులను చైతన్య పరుస్తాం .బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది.

## బిబిపేట్ నందు జడ్పిహెచ్ఎస్ తిమ్మయ్య గారి నారాయణరెడ్డి సుశీల స్కూల్‌ని సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



జిల్లా కలెక్టర్ శుక్రవారం నాడు బిబిపేట్ నందు జడ్పిహెచ్ ఎస్ తిమ్మయ్య గారి నారాయణరెడ్డి సుశీల స్కూల్ సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి మరియు అశోక్ మండల విద్యాశాఖ అధికారి కలెక్టర్‌కి స్వాగతం పలికారు. స్కూల్ వాతావరణము మరియు స్కూల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ టెన్త్ క్లాస్ విద్యార్థి విద్యార్థులతోని కలెక్టర్ అవగాహన కల్పించడం జరిగింది. జరగబోయే టెన్త్ క్లాస్ రిజల్ట్ లో 100% రిజల్ట్ రావాలని ఆదేశాలు ఇవ్వడం అయినది. ప్రభుత్వ స్కూల్ అయినప్పటికీ అన్ని సౌకర్యాలు కల్పించినందుకు మిడ్ డే మీల్స్ ఫెసిలిటీస్ విద్యార్థి విద్యార్థులు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వారిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం పరిచారు. దాని తర్వాత బిబిపేట్ గ్రామపంచాయతీ సంబంధించిన ఓపెన్ వెల్ పరిశీలించడం జరిగింది రాబోయే సమ్మర్లో ఏ గ్రామానికి గాని నీటి ఎద్దడి కాకుండా చూసుకోవాలని సంబంధిత ఏ ఈ ని మరియు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. ఓపెన్ వెల్ కు జాలి మూత ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలో నిధులు లేవని తెలుపగా కలెక్టర్ నిధులను ఇస్తారని చెప్పడం జరిగింది సంబంధిత ఈ.ఈ. కి ఎస్టిమేట్ వేసి సమర్పించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. దాని తర్వాత మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలించడం జరిగింది దానికి గాను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడమైనది బిల్డింగ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ స్లాబ్ కొరకు ఇసుక కావాలని గోరా కలెక్టర్ ని అడగగా మాచారెడ్డి లో అందుబాటులో ఉందని ఇప్పిస్తాను తెలపడం జరిగింది. దాని తర్వాత భాగంగా నర్సరీ పరిశీలించడం జరిగింది మొక్కలు 100% సర్వేలు కావాలని అలాగే షిఫ్టింగ్ గ్రేడింగ్ కూడా చేయాలని ఆదేశాలు ఇవ్వడం అయినది మంగళవారం శుక్రవారం వాటర్ మొక్కలకు పోయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందర్ నాయక్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి జిల్లా ప్రజా పరిషత్ కామారెడ్డి సతీష్ యాదవ్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఏడి ల్యాండ్ సర్వే ప్రత్యేక అధికారి శ్రీనివాస్ డిఎల్పిఓ కామారెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ, ఏఈఈ, ఎంబి అండ్ ఇంట్రా సుభాష్ డిప్యూటీ హౌసింగ్ సత్యనారాయణ తాసిల్దార్ పూర్ణచంద్ర ఉదయ్ కుమార్ ఎంపీడీవో అబ్బాగాడు ఎంపీఓ రజిని ఏపీవో సురేందర్ డిస్టిక్ ప్లాంటేషన్ మేనేజర్ డిఆర్డిఏ రమేష్ పంచ సెక్రటరీ ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ రాము ఆర్ ఐ పాల్గొన్నారు.

## గౌవ్ బచావ్ దేశ్ బచావో

### గోరక్షణ రాష్ట్ర అధ్యక్షులు ఈసంపల్లి వెంకన్న




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారినీ మర్యాదపూర్వక కలిసి వేసవి దృష్ట్యా రాజన్న గోశాలలో కోడెలు ఆవులు చలువ పందిరిలు పచ్చి గడ్డి నిరంతర త్రాగునీరు పూర్తిస్థాయి పశు వైద్యుడు ఉండాలని ఈవోకు వివరించారు ఈఓ సానుకూలంగా స్పందించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని దేవాలయం కేంద్రంగా గోశాలను ఏర్పాటు చేయాలని ప్రతి ఇంటిలో దేశి గోవులను పెంచాలని గోవధ తొలగించాలని అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాంత గోరక్షక్ టోలి సభ్యులు వూట్కూరి రాధాకృష్ణా రెడ్డి విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకారదర్శ గడప కిషోర్ రావు గౌరిశెట్టి శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి శ్రీపతి రాజ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తో కలిసి శుక్రవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పనితీరు ఆధారంగా బదిలీలు చేపట్టినట్లు తెలుస్తున్నది. బదిలీ అయిన ఐపీఎస్ లు:

రామగుండం సీపీ గా అంబర్ కిషోర్ ఝా
వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్
ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ
కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర
నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయిచైతన్య
కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం
ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్
నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్
భువనగిరి డీసీపీగా అక్షాన్ష్ యాదవ్
సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్
సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్




వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్
మంచిర్యాల డీసీపీగా భాస్కర్
పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్
సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి
సూర్యాపేట ఎస్పీగా నరసింహ
సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు
సీఐడీ ఎస్పీగా పి.రవీందర్
ఎస్ ఐ బి ఎస్పీగా వై.సాయిశేఖర్
అడిషనల్ డీజీపీ (పర్సనల్)గా అనిల్‌కుమార్
ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీగా చేతన లుగా నియమించారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా,మాల్ ప్రాక్టీస్ జరుగకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ జరుగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. శుక్రవారం జరిగిన పరీక్షలో 9337 మంది విద్యార్థులకు గాను 8953 మంది విద్యార్థులు హాజరయ్యారని, 384 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7347 మందికి గాను 7116 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1990 మంది విద్యార్థులకు గాను 1837 మంది హాజరు కాగా, 153 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించాలని, మాల్ ప్రాక్టీస్‌కి ఆస్కారం ఇవ్వకూడదని తెలిపారు.

## మహిళా మేలుకో ప్రపంచాన్ని ఏలుకో : న్యాయమూర్తి స్వరూప రాణి



### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 7:

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి పట్టణం కలెక్టరేట్ ఆఫీస్ ఆవరణలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాఖ ఆదేశానుసారము మహిళా దినోత్సవ వేడుకల గోడప్రతిని ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వప్న రాణి సునీల్ కుమార్ రెడ్డి, కార్యదర్శి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, పెద్దపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ కన్వీనర్ తూము రవీందర్ పటేల్, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీ. వేణు గోపాల్ రావు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి లెంకల బ్రహ్మానంద రెడ్డి, కోశాధికారి కే. కరుణాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి అంజని, ఉపాధ్యక్షులు ఎండీ. సాజిద్ అలీ, సంయుక్త కార్యదర్శి రౌతు ఆలేఖ్య పటేల్, కవిత, సిడిపిఓ , వివిధ శాఖల అధికారులు మరియు మహిళా ఉద్యోగులతో కలిపి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం తరువాత మహిళల ఆటల పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా శ్రీమతి స్వప్న రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీన నిర్వహించడం మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం. మహిళలందరూ వివిధ రంగాలలో అభివృద్ధి చెందాలని, మహిళల సమస్యలను తీర్చడానికి మనమంతా ముందు ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తూము రవీందర్ పటేల్, అధ్యక్షులు మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని గ్రామా స్థాయి నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలని,విద్యార్థినిగా, అధికారిణిగా, కుటుంబ పరంగా, రాజకీయ పరంగా, వ్యాపార పరంగా, సామాజికంగా ఎంతో ఎతుకు ఎదగాలని, ప్రపంచ వ్యాప్తంగా వివిధ హోదాలలో ఉంది మంచి పేరు సంపాదించిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని తెలియచేసారు. మగవారికంటే మహిళలు ఎందులో కూడా తక్కువ కాదని నిరూపించుకోవాలని పిలుపును ఇచ్చారు.

## కామారెడ్డి జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర

### ఇంటెలిజెన్స్ కి బదిలీ అయిన సింధు శర్మ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర ను నియమిస్తున్నట్టు రాష్ట్ర పోలీస్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా ప్రస్తుతం పని చేస్తున్న జిల్లా ఎస్పీ సింధు శర్మను ఇంటలిజెన్స్ విభాగాని కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జరి అయ్యాయి. 2023 అక్టోబర్ లో కామారెడ్డి జిల్లా ఎస్పీగా సింధు శర్మ బాధ్యత స్వీకరించారు. రాజేష్ చంద్ర యాదాద్రి డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న ఆయనను కామారెడ్డికి బదిలీ చేశారు.

## పోలీస్ స్టేషన్లో ఇఫ్తార్ విందు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో, శుక్రవారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్, ఇతర విభాగాలలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు, సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయం నందు పనిచేస్తున్న అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమము అనేది అన్ని మతాలవారు ఐక్యంగా ఉండడం కొరకు, సామరస్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు : కార్పొరేటర్ ఆర్ ఎన్ వై




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్.ఎన్ డి పి అండర్ హై సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ కల్వరాల్ వజ్రోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సదాశివనగర్ మండలంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ కల్వరాల్ 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుక మరియు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ పూర్వ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి అనుభవాలు పంచుకున్నారు. అలాగే పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన కొత్త కంప్యూటర్ రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, మౌలిక సదుపాయాలపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్కూల్ అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# కల్మలచెరువు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరము



నీలగిరి వార్త గరిడేపల్లి.

కీ.శేకుక్కునూరు శంకరయ్య జానకమ్మ ల జ్ఞాపకార్థం సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వారిచే, కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో... ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించబడినది. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు దాదాపు 120 మందిని పరీక్షించి, అవసరమైన కంటి అద్దాలు అందజేసి, కంటి ఆపరేషన్ కొరకు 30 మందిని సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి వెహికల్ లో తీసుకెళ్లినారు. ఈ కార్యక్రమంలో. లయన్స్ క్లబ్ వైద్య సిబ్బంది మరియు కల్మలచెరువు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు జమ్ము మగత నాయక్, సైదిరెడ్డి మరియు గ్రామస్తులు కుక్కునూరు గోవర్ధన్, బచ్చలకూరి నాగశేఖర్, బచ్చలకూరి శ్రీను, అనంత కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో "పెల్వీ ఈజ్" గ్రాండ్ లాంచ్

## - మహిళల ఆరోగ్య సంరక్షణలో టెకారో విప్లవాత్మక ముందడుగు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదరాబాద్, మార్చి 7, 2025: మహిళల ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, టెకారో ఇన్నోవ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన "పెల్వీ ఈజ్ ( వైద్య పరికరాన్ని లిజవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జెఎన్ టి యు హెచ్ )లిలో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి ,అంతర్జాతీయ ప్రఖ్యాత పెల్విక్ హెల్త్ ఎడ్యుకేటర్ డా. సునితా పటేల్ ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. అదనంగా, కాలేజీ ప్రిన్సిపల్ డా. జి.వి. నరసింహారెడ్డి, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు డా. ఆర్. శ్రీదేవి, డా. జి. విజయకుమారి,డా.పి.భ్రమరఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**మహిళల ఆరోగ్య సంరక్షణలో టెకారో నూతన మార్గదర్శి**

జేఎన్‌టీయూహెచ్ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ లిలో అభివృద్ధి చెందిన టెకారో ఇన్నోవ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రసూతి, గైనకాలజీ, ప్రసవానంతర సంరక్షణ, కాస్మెటిక్ రీకన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో అధునాతన, ఖర్చు తగ్గిన వైద్య పరిష్కారాలను అందిస్తోంది. పెల్విక్ ఫ్లోర్ డిస్‌ఫంక్షన్ సమస్య అనేక మహిళలను ప్రభావితం చేస్తోంది, అయితే ఇది తరచుగా గుర్తించబడని సమస్యగానే మిగిలిపోతుంది. దీన్ని పరిష్కరించేందుకు టెకారో సంస్థ పెరినియోమీటర్లు, వెజైనల్ వెయిట్స్, డైలేటర్లు వంటి వైద్య పరికరాలను అభివృద్ధి చేసింది. ఇవి మూత్ర నియంత్రణ, కండరాల బలవర్ధనం, ప్రసవానంతర ఆరోగ్యాన్ని మెరుగు పరచడం వంటి ప్రయోజనాలను అందించాయి.

ఇవే కాకుండా, లిటెకారో ఇన్నోవేషన్ సెంటర్ (జెటి బి ఐ ,జెఎన్ టి యు హెచ్ కుకట్‌పల్లి)లిను సందర్శించి వారి పరిశోధనలు, అభివృద్ధిని దగ్గరగా చూడవచ్చు.

**"పెల్వీ ఈజ్" - మహిళల ఆరోగ్య సంరక్షణలో ఒక కీలక ముందడుగు**

ఈ ప్రెస్ మీట్‌లో, టెకారో వ్యవస్థాపకులు నిశాంత్ కుమార్ మార్తా (జేఎన్‌టీయూహెచ్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థి) మరియు గోపారి రుగ్వేధ్ "పెల్వీ ఈజ్"ను పరిచయం చేస్తూ, దాని ద్వారా పెల్విక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు వినూత్న సాంకేతిక పరిష్కారాలను ఎలా అందిస్తున్నామో వివరించారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాటాడుతూ, "మహిళల ఆరోగ్య సమస్యల కంటే వాటిపై ఉన్న సామా జిక మౌనం ఎక్కువ సమస్య" అని అన్నారు. అలాగే, డా. సునితా పటేల్ పెల్విక్ ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ప్రపంచవ్యాప్తంగా వేలాది థెరపిస్టులను శిక్షణ అందించినం దుకు ప్రశంసించారు.

**నౌజవాన్ అంత్రప్రెన్యూర్ నిశాంత్ కుమార్ మార్తా - యువతకు స్ఫూర్తిదాయక కథనం**

కేవలం 22 సంవత్సరాల వయస్సులోనే, నిశాంత్ కుమార్ మార్తా టెకారోను స్థాపించి అపూర్వ విజయాన్ని సాధించారు. ప్రొఫెసర్ రెడ్డి మాట్లాడుతూ, "యువ పారిశ్రామికవేత్తలు విజయం సాధించడానికి కుటుంబం, మిత్రులు, విద్యాసంస్థల మద్దతు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.

**"స్టాప్ ది సైలెన్స్ ఆఫ్ సఫరింగ్స్" - ఒక సామాజిక ఉద్యమం**

"పెల్వీ ఈజ్" లాంచ్‌తో పాటు, మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు "స్టాప్ ది సైలెన్స్ ఆఫ్ సఫరింగ్స్" అనే సామాజిక ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించేందుకు అనే హాష్‌టాగ్‌ను సోషల్ మీడియాలో ఉపయోగించాలని హాజరైన వారిని కోరారు.

"ఈ ఉద్యమం కేవలం బ్రాండ్ ప్రమోషన్ మాత్రమే కాదు -ఇది మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు తీసుకున్న అనుభవాత్మక ముందడుగు. ప్రతి మహిళ ఆరోగ్య భద్రత పొందాలి" అని ప్రొఫెసర్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమం ప్రముఖ మీడియా సంస్థలు, ఆరోగ్య నిపుణులు, పరిశ్రమ నిపుణులు, జర్నలిస్టుల ఆసక్తిని ఆకర్షించింది, "పెల్వీ ఈజ్" వైద్య రంగంపై చూపే ప్రభావంపై విస్తృత చర్చలు జరిగాయి.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం: కేపీ వివేకానంద్

కూకట్ పల్లి మార్చి 7 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తిలో 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్ మాట్లాడుతూ గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. అనంతరం సంజయ్ పూరి కాలనీలో అభివృద్ధి పనుల శంకుస్థాపన నిర్వహించారు 30 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా డివిజన్ పరిధిలో మిగిలిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం నిజాంపేట్ సప్త గిరి గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవ మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు . అలా అయితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆ ఇల్లు మాత్రమే అభివృద్ధి ఆని అదే మహిళాభివృద్ధిలో ఉంటే సమాజం బాగుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని కామారెడ్డి పురపాలక సంఘ అకౌంటెంట్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ శాఖ అకౌంటెంట్ రాములు సమయపాలన పాటించడం లేదు, మున్సిపల్ కార్యాలయానికి ప్రతిరోజు 12 గంటలు దాటిన తర్వాత ప్రతిరోజు వస్తున్నాడని వచ్చి మళ్లీ ఏదో టైంలో వెళ్ళిపోతున్నాడని ఆరోపణలు మీడియా దృష్టికి రావడంతో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని మీడియా వివరణ కోరగా మీడియాతో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మాట్లాడారు అకౌంటెంట్ రాములు ఎప్పుడొస్తే ఏముందండి అతను లేకపోతే అకౌంటెంట్ రాములు పనులు ఆగడం లేదుకదా అని సమాధానం చెబుతున్నారు. మున్సిపల్ కార్యాలయానికి ఎన్ని గంటలకు రావాలని అడిగితే అకౌంటెంట్ సెక్షన్ అనేది చాలా ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలి, కాబట్టి తన పని తను చేసుకుంటున్నాడని, అతను ఎప్పుడు వస్తే ఏంటి మీకు వారితో ఏమన్నా పని ఉందా అని చెప్పడం చాలా విడ్డూరకరంగా ఉంది. సమయపాలన పాటించని మున్సిపల్ అకౌంటెంట్ రాములు పైన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ చర్యలు తీసుకొని సమయపాలన పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రతిభ కనపరిచిన అగ్రహారం అర్థశాస్త్ర విభాగ విద్యార్థులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం కళాశాల లో విద్యాశాఖ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల సమర్పణ ఎంపిక పోటీలలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం విద్యార్థులు తమ ప్రాజెక్టును సమర్థవంతంగా సమర్పించి పలువురి మన్ననలను పొందారని ప్రాజెక్టు పర్యవేక్షకులు, అర్థశాస్త్ర విభాగ అధిపతి శ్రీమతి మార్కొండ శకుంతల మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి శంకర్ తెలిపారు. కళాశాలకు చెందిన అర్థశాస్త్ర విభాగాధిపతి శ్రీమతి మార్కొండ శకుంతల పర్యవేక్షణలో విద్యార్థులు జాషువ విష్ణు గంగ సాయి అక్షయ్ మరియు కుర్ర వినయ్ ఇంపాక్ట్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఆన్ బయింగ్ బిహేవియర్ ఆఫ్ కన్స్యూమర్ ఎ స్టడీ ఇన్ రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అనే అంశంపై రూపొందించిన స్టడీ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది ఇందులో భాగంగా విద్యార్థులు సిరిసిల్ల జిల్లాలో సర్వే నిర్వహించి చక్కని ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు ఈ ప్రాజెక్టును ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నాంపల్లి హైదరాబాద్ లో విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి, న్యాయ నిర్ణేతల మన్ననలను పొందారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం అర్థశాస్త్ర విభాగం విద్యార్థులు ఈ పరిశోధన ద్వారా ఈ విధంగా ప్రత్యక్షంగా సర్వే చేయడం తమకు మంచి అనుభవం ఇచ్చిందని సర్వే ద్వారా వినియోగ దారుల పై జీఎస్టీ ప్రభావం ఏ విధంగా ఉందో తమ ప్రాజెక్టు లో ప్రత్యక్షంగా వివరించారు. రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రాజెక్టు పర్యవేక్షకురాలిగా పాల్గొన్న అర్థశాస్త్ర విభాగాధిపతి శ్రీమతి మార్కొండ శకుంతల మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి శంకర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. టి. లావణ్య జిజ్ఞాస సమన్వయకర్త డాక్టర్. ఎస్ కృష్ణ ప్రసాద్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శోభారాణి స్టాఫ్ సెక్రటరీ శ్రీధర్ రావ్ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి షీ టీం పై అవగాహన కార్యక్రమం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నాగిరెడ్డిపేట్ మండలంలో శుక్రవారం రోజున ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీటీం, సైబర్ క్రైమ్,గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించు కోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు %ు -ాఖటవ ఖజూజూ% డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలుపడం జరిగింది, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వారికి తెలుపునైనది మరియు మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి షి టీం సభ్యులు సుప్రజ, శ్రీనివాస్, మరియు ప్రిన్సిపల్ ఏ. రాంప్రసాద్ గారు మరియువిద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం తిప్పాపూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఆగి ఉన్న లారీని ఇండికా కారు ఢీకొనడంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. కారులో ప్రయాణిస్తున్న 3 యువకులకు గాయాలయ్యాయి. ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు ప్రస్తుతం వేములవాడ రూరల్ ఫాజుల్ నగర్ గ్రామస్తులుగా నిర్ధారించారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని తెలిపారు వేములవాడ పట్టణ పోలీస్ అధికారులు కూడా తెలుసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# కూర కృష్ణ మృతి బాధాకరం

## 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని సంతోషిమాత కాలనీకి చెందిన కూర కృష్ణ పెయింటర్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ గురువారం జరగాడంతో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్ ఆయన కుటుంబానికి 25 కేజీల బియ్యం శుక్రవారం అందించారు .ఈ కార్యక్రమంలో అంకూరి శేఖర్, కొండ్రెడ్డి వెంకటయ్య, భాషాపాక విజయ్ ,నల్ల రఘు, కూర ఎల్లయ్య ,తదితరులు ఉన్నారు,.

# కీతవారి గూడెం , గడ్డి పెల్లి గ్రామాలను మండలం కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి.

### పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**నీలగిరి వార్త గరిడేపల్లి:**

గరిడేపల్లి మండలంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కీతవారిగూడెం –గడ్డిపల్లి గ్రామాలను కూడా మండల కేంద్రాలుగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తోడ్పాటును అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గరిడేపల్లి మండలం లోని గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు పరిపాలన ఇంకా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యం తో కొత్తగా మండలాలను,రెవిన్యూ డివిజన్లుఏర్పాటు చేస్తున్నారని,అన్ని హంగులు,అర్హతలు ఉన్నటువంటి కీతవారిగూడెం - గడ్డిపల్లి గ్రామాలను మండలాలు గా ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్దేశ్యం అయిన పరిపాలనను ప్రజలకుమరింత అందుబాటులోకితీసుక రావచ్చుననిఆయన అన్నారు.ఇప్పటికే కీతవారిగూడెం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మండల సాధనకు పోరాటం చేస్తున్నారని, వారి పోరాటం న్యాయమైనదని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం దానిని మండల కేంద్రం చేయాలని, పారిశ్రామికంగా, విద్యా పరంగా, వ్యవసాయికంగా అభివృద్ధి చెందుతున్న గడ్డిపల్లి గ్రామాన్ని కూడా, పెన్ పహాడ్ మండలం లోని కొన్ని గ్రామాలను కలిపి మండల కేంద్రం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకటరెడ్డి, తాళ్ల తిరపయ్య,గోధుమల వెంకటేశ్వర్లు, ఈశ్వరాచారీ, అచ్చయ్య,పోకల ఆంజనేయులు, పోకల నర్సింహారావు, షైక్ పీర్ సాహెబ్, నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమం జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 07**

మునగాల: ప్రజాసమస్యలపై సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం పార్టీ మండల విస్తృతసమావేశం బోళ్ళ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రజా సమస్యల పైన సీపీఎం పార్టీ పోరుబాట కార్యక్రమం పేరుతో ఈనెల 7 నుండి 28 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా సమస్యల పైన ఇంటింటి సర్వే నిర్వహించి వాటి పరిష్కారం కొరకు మండల తహసిల్దార్ కార్యాలయమును ఈనెల 24న ముట్టడిస్తామని తెలిపినారు. అదేవిధంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించి సమస్యల పరిష్కారాంకై పోరుబాట తోఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీజిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం,మండల కమిటీసభ్యులు చందా చంద్రయ్య, ఉపేందర్, మండల వెంకటాద్రి, సైదులు,లింగయ్య, సతీష్, పిచ్చయ్య, ప్రజా సంఘాల, నాయకులు గడ్డం వినోద్, మంగమ్మ, వివిధ గ్రామాల పార్టీ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా కొండా శ్రీనివాసరావు, కొండ్లె కృష్ణయ్య నియామకం

### కొండా శ్రీనివాస రావు, కొండ్లె కృష్ణయ్య, నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు





**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పత్రికా విలేఖరులు, కొండా శ్రీనివాస రావు, కొండ్లె కృష్ణయ్యలు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు నియామక పత్రం అందజేశారు. కొండా శ్రీనివాస రావు, కొండ్లె కృష్ణయ్య సేవలు ఆర్యవైశ్య మహాసభకు ఎంతో అవసరమని వారు బాధ్యతగా పనిచేసి ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయిన కొండా శ్రీనివాస రావు, కొండ్లె కృష్ణయ్య లు మాట్లాడుతూ తమ శక్తి మేరకు పనిచేసే ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి విశేష కృషి చేస్తామని అన్నారు. తమను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన ఆర్యవైశ్య ప్రముఖులు అందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.

# తాటి కోల్ ముదిగొండ రీచులు .. ఇసుక తరలింపుకు ఆన్లైన్ నిబంధనలు

### జిల్లా మైనింగ్ ఏడి జాకోబ్

### దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్ స్పష్టం

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాను నియంత్రించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం అమలు చేసిందని నల్లగొండ జిల్లా మైనింగ్ ఏడి జాకోబ్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల తాసిల్దార్ ఎంపీడీవో పట్టణ సీఐ మైనింగ్ ఏడి విస్తృతసాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా మైనింగ్ ఏడి జాకోబ్ మాట్లాడుతూ దేవరకొండ మండలంలో ఇసుక రీచ్ లను ముదిగొండ తాటుకోల్ గ్రామాలలో గుర్తించామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మైనింగ్ ఏడి జాకోబు మాట్లాడుతూ గృహ వినియోగ అవసరాల కోసం సరసమైన ధరలకు ఇసుకను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం మన ఇసుక వాహనం అనే యాప్ ను ప్రత్యేకంగా రూపొందించి నూతన పథకాన్ని అమలు చేసిందని వారన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ప్రభుత్వనికి ఆదాయం తో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారన్నారు. ఈ విధానంలో ఇసుకను వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటుందని వారు తెలియజేశారు. అంతేకాకుండా ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఇసుకకు రవాణా ఖర్చులు మొత్తం వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా ట్రాక్టర్ ద్వారా ఇసుకను చేరవేసేవారు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ కార్డు ఇంజన్ నెంబర్ తో పాటు ఇన్సూరెన్స్ పొల్యూషన్ ట్రాక్టర్ డ్రైవర్ యొక్క లైసెన్స్ వారి యొక్క బ్యాంకు సెల్ ఫోన్ నెంబర్ వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ట్రాక్టర్ యొక్క యజమాని 15 వేల రూపాయలను డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, ఇసుకను బుక్ చేసుకునే వారు మన ఇసుక వాహనం ఆప్ ద్వారా చేసుకోవచ్చని 20 కిలోమీటర్ల వరకు సగటు రేటును నిర్ణయిస్తూ 20 కిలోమీటర్ల పైబడిన వారికి వేరే ధరను ఆన్లైన్లో నిర్వహిస్తుందని మైనింగ్ ఏడి జాకోబ్ తెలియజేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే తరలించిన వారిపై



ప్రభుత్వపరమైన కఠిన చర్యలు ఉంటాయని, వాటితోపాటు లైసెన్స్ లేని డ్రైవర్ పై కూడా ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని ఆయన తెలియజేశారు. వినియోగదారులు ప్రజలు సందేహాలు సలహాలు అక్రమంగా ఇసుకను తరలించిన 9441261722 నంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు అన్ని రంగాలలో ముందుఉండాలి:

### పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:**

మునగాల:నేటి నవీన సమాజంలో మహిళలు అన్ని రంగాలలో తమ యొక్క ప్రతిభను ప్రదర్శిస్తూ పురుషులకు దీటుగా రాణిస్తున్నారని సాయి గాయత్రి విద్యాలయ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ అన్నారు, ఈనెల 8న శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారంమండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రీ విద్యాలయ నందు నిర్వహించిన ముందస్తు అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని తమ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను మరియు బోధనేతర మహిళ సిబ్బందిని ఘనంగా సన్మానించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సమాజ అభివృద్ధి మరియు పురోగమనం మహిళ చేతుల్లోనే ఉన్నదని, అలాంటి మహిళ నేడు విద్యా ఉద్యోగ వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధిస్తూ తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారని, అయినా మన భారతీయ స్త్రీనాగరికత పూర్వీకుల ఆచార సంప్రదాయాలు కట్టుబాట్లు అలవాట్లు మాత్రం మహిళలు విడిచి పెట్టకుండా తమ ముందు తరాల మహిళలకు తెలియజేస్తూ భారతీయ స్త్రీ గొప్పతనాన్ని మరియు తెలుగింటి ఆడపడుచుల ఆదర్శ





భావాలను, చాకలి ఐలమ్మ ,రాణి రుద్రమదేవి పోరాట స్ఫూర్తిని ప్రపంచ దేశాల ముందు నిలపాల్సిన బాధ్యత నేటితరం మహిళలదే అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అర్వపల్లిఉషారాణి, ఏ.వో.రణబోతు ప్రభాకర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ పాలకీడు స్కూల్ నందు మహిళా దినోత్సవం



**నీలగిరి వార్త పాలకీడు**

ప్రాథమిక పాఠశాల పాలకీడు నందు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకీడు పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు రేష్మ బేగంని మరియు పాఠశాలలో పనిచేయుచున్న ఇతర మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదావత్ దసరా నాయక్ ఉపాధ్యాయులు జి బాబు ఆర్ అంజయ్య పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలి

### ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌కు

### వినతిపత్రంఅందజేస్తున్న సిఐటియునాయకులు

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:**

మునగాల: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామపంచాయితీ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

శుక్రవారం ఈసందర్భంగా సిఐటియుజిల్లాకమిటీసభ్యులు బచ్చల కూర స్వరాజ్యం మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేస్తామని అందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు . వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు గ్రామపంచాయతీ కార్మికులకు జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పి రెండు నెలలు గడిచిన ఇంతవరకు అమలు చేయలేదన్నారు.గ్రామపంచాయతీ



కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున వాటిని దృష్టిలో పెట్టుకుని కార్మికులకు పనిలో వెసులుబాటు కల్పించి ఒక్క పూట పనులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయి సెండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండారు గురవమ్మ , యల్ నాగార్జున, ఎం ఎంకన్న, పి నరసయ్య, ఎం ముత్తయ్య, డి రవి, బి సైదాలు, రాజు, ఎం వీరయ్య, బి పరుశరాములు, యస్ రఘు, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్త కృష్ణమూర్తి



**మద్దిరాల నీలగిరి వార్త మార్చి 8**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం మద్దిరాల గ్రామానికి చెందిన జలగం కోటేష్ తమ్ముడు జలగం మహేష్ వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించిన మండల కార్యనిర్వాహక అధ్యక్షులు మార్త కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో మద్దిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలమాస ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామకూర కృష్ణ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చామకూరి నరేష్ మల్లారపు కృష్ణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కసనబోయిన లింగమూర్తి మల్లారపు వెంకన్న మల్లారపు కాశయ్య తునికి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

### కొప్పుల జైపాల్ రెడ్డి

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:**

మునగాల:మండలకేంద్రంలో గల జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి 21 పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా కోదాడ స్థానిక శాసన సభ్యురాలు శ్రీ నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి గారి పిలుపు మేరకు మునగాల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు షేక్ పాషా ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి , కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ, కోదాడ శాసన సభ్యురాలు శ్రీ నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి,వారిని మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చే సమయాల్లో శాలువాలు పూల బొకేలు తీసుకొని రావద్దని వాటికి బదులు విద్యార్థులకి ఉపయోగపడే నోట్బుక్స్



ఇతర సామాగ్రిని విద్యార్థులకు అందించాలని కోరారని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని వారికి చదువు చెప్పిన గురువులకి తల్లిదండ్రులకి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామెల్, రేణబోతు వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెళ్ళపాటి సాయి, బోళ్ల రంగారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు అంజిరెడ్డి, చేగొండి శ్రీనివాస్,రమేష్, వీరాచారి, బోనాల కోటేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహెూత్సవానికి హాజరైన సంకినేని వరుణ్



**మద్దిరాల నీలగిరి వార్త మార్చి 8**

సూర్యాపేట జిల్లామద్దిరాల తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో వివాహ మహెూత్సవానికి హాజరైన సంకినేని వరుణ్ నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లపు అశోక్ కూతురు వివాహ మహెూత్సవం చిననిమిల ఎక్స్ రోడ్డులో జరిగిన వివాహ వేడుకల్లో బి జె వై ఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్ కాపు రవి జిల్లా కౌన్సిల్ సభ్యులు సాగర్ బిజెపి మండల అధ్యక్షులు వడ్డానం కిరణ్ జిల్లా నాయకులు జలగం అచ్చయ్య గంగయ్య భూతం మల్లయ్య వాసు శ్రీహరి రమేష్ రవి చారి విక్రం తదితరులు పాల్గొన్నారు.

# 10 నుండి 26 వరకు సిపిఎం పోరుబాట

### ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:**

మునగాల:పాలకవర్గాలు తన ఎన్నికల వాగ్దానంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 10 నుండి 26 వరకు జరుగు పోరు బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు .శుక్రవారం స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవనంలోవిలేకరుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 15 మాసాల కాలంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహాయిస్తే,ఒక్క వాగ్దానం కూడా అమలు చేయలేదని వారు విమర్శించారు.సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధనకై మార్చి 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామాల్లో పట్టణాలలో సర్వేలు నిర్వహిస్తాం స్థానికంగా పంచాయతీ కార్యదర్శులకు మున్సిపల్ కమిషనర్లకు వ్యక్తిగత సామూహిక సమస్యలపై మెమోరండల్ అందజేస్తాం.మార్చి 17 18 తేదీల్లో అన్ని తహసిల్దార్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు




వారు తెలిపారు. అంతి మంగా మార్చి 26వ తేదీన వేలాదిమంది చే సూర్యాపేట జిల్లాకలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు రాములు తెలిపారు. ఈసమావేశంలో సిపిఎం నాయకులు జిల్లారైతుసంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు, అనంతగిరి మండలకార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మహిళా సంఘం నాయకురాలు కుక్కడపు నళిని,సిపిఎం పార్టీ పట్టణకమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీ, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు. అనంతరం ఎల్.బి నగర్ డిసిపీ గాను, ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయినారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాణాపురంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






**ముదిగొండ నీలగిరి వార్త మార్చి 7.**

బాణాపురం: మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి పుష్పవల్లి, శ్రీదేవి, స్కూల్ వర్కర్ పద్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు వెంకట్రావమ్మలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "మహిళా అభ్యున్నతి దేశ అభ్యున్నతికి మూలస్తంభం. సమానత్వం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మహిళా సాధికారతపై అవగాహన పెంపొందించుకునేలా చర్చలు జరిగాయి. మహిళల హక్కులు, సమాన అవకాశాల ప్రాముఖ్యతపై విద్యార్థులు ప్రసంగించారు. ఈ వేడుకలు అందరిని ఆకట్టుకోవడంతో పాటు, మహిళా సాధికారతకు మంచి సందేశాన్ని అందించాయి.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ..

## లక్షల్లో డబ్బు, బంగారం స్వాహా చేసిన నిందితుడి అరెస్టు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, అలాగే నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బుతో పాటు బంగారు అభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు సుమారు ఐదు లక్షల పదివేల రూపాయల విలువ గల గ్రాముల బంగారు అభరణాలతో పాటు 2లక్షల 68 వేల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లను, %×ణఖీజ% డెబిట్ కార్డుని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లావీరపునాయునిపల్లి మండలం, ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానంద రెడ్డి ఆలియాస్ కిషోర్ రెడ్డి (37) కొద్ది కాలం ప్రవైయిట్ టీచర్‌గా పనిచేస్తూ వచ్చిన జీతం డబ్బు తన జల్సాలకు ఖర్చు కావడంతో తన తోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకోని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేసిన సంఘటనలో నిందితుడుపై అంధ్రప్రదేశ్‌లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జైలు జీవితం గడిపిన అనంతరం నిందితుడు తన మకాంను హన్మకొండకు మార్చుకున్నాడు. ఇక్కడ నిందితుడు కొత్త పేరుతో ఓ ప్రవైయిట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం నిందితుడు అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయురాలి పరిచయం చేసుకొన్నాడు. తనకు వరంగల్ ఎన్.ఐ.టిలో పరిచయస్తులు వున్నారని ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయురాలిని నమ్మించి ఆమెవద్ద ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఆమె కొడుకు ఎన్.ఐ.టిలో సీటు ఇప్పిస్తానని 60గ్రాముల బంగారు అభరణాలు తీసుకుని అక్కడి మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుండి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. నిందితుడు మోసం దోచుకున్న సోమ్ముతో జల్సాలు చేయడంతో పాటు, ఇంటి గృహొపరకరణాలు, బంగారు అభరణాలు చేయించుకున్నాడు. ఈ రోజు తాను నివాసం వుంటున్న కిరాయి ఇంటినుండి సామాను తరలిస్తుండుగా పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు. అదే విదంగా ప్రైవేట్ పాఠశాల యాజమానులను ఉద్దేశించి కొత్తగా జాయిన్ అయ్యే టీచర్ల యొక్క పూర్తి వివరాలు మరియు వారు ఎక్కడ పని చేసి వచ్చారో, వారి పై ఏమైనా కేసులు ఉన్నాయో విచారించిన తర్వాతనే స్కూల్‌లో జాయిన్ చేసుకోగలరనిఏసీపీ విజ్ఞప్తి చేసారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపిగా జనార్ధన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డీసీపీ గా బి. జనార్ధన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్ కో విభాగంలో అదనపు ఎస్పీ గా పని పనిచేస్తున్న జనార్ధన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎస్.పి గా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ క్రైమ్ డీసీపీ నియమించడం జరిగింది. జనార్ధన్ గతంలో ఎస్.ఐ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్, ఏసీపీ గా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేశారు.



# సేవార్ధమే జీవితం - ముదిగొండ తహశీల్దార్ కొక్కుల సునీతా ఎలిజబెత్ ప్రస్థానం

## నీలగిరివార్త ప్రత్యేక కథనం

**ముదిగొండ నీలగిరి వార్త మార్చి 7.**

ముదిగొండ, మార్చి 8: ప్రభుత్వ పరిపాలనలో మహిళల భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి కీలకమని మరోసారి నిరూపించిన మహిళా అధికారి కొక్కుల సునీతా ఎలిజబెత్. ముదిగొండ తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ పరిపాలన, ప్రజాసంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**ఉద్యోగ ప్రస్థానం**

2003లో గార్లలో టైపిస్ట్‌గా ప్రారంభమైన ఆమె ప్రభుత్వ ఉద్యోగ జీవితం, అనేక ప్రమోషన్లతో ముదిగొండ తహశీల్దార్ స్థాయికి చేరుకుంది. రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా, నాయబ్ తహశీల్దార్‌గా అనేక ప్రాజెక్టుల్లో పనిచేస్తూ, పారదర్శక పరిపాలనకు మార్గదర్శకంగా నిలిచారు.

**సేవా తత్వం మరియు సామాజిక బాధ్యత**

ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, తలసేమియా బాధిత చిన్నారులకు, నిరుపేద విద్యార్థులకు సహాయం అందిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**మహిళల విద్య ఆర్థిక స్వాతంత్ర్యం పై ఆమె సందేశం**



ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె విద్యార్థినులకు స్పష్టమైన సందేశాన్ని అందించారు. “పెళ్లి ఒక ఎంపిక, కానీ ఆర్థిక స్వాతంత్ర్యం ఒక అవసరం!”
ముందుగా విద్యను పూర్తి చేసి, ఉద్యోగ స్థిరతను సాధించిన తర్వాతే పెళ్లి చేసుకోవాలి.
. స్వయం సంపత్తితో గౌరవంగా జీవించేందుకు, ఉద్యోగం అత్యవసరం.
మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

సమాంలో మార్పు తీసుకువచ్చే మహిళా అధికారి కొక్కుల సునీతా ఎలిజబెత్ సేవలకు ప్రజల నుంచి విశేష ప్రశంసలు అందుతున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# ఆపద సమయంలో... సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## గోల్డ్ చెకింగ్ మిషన్ను ప్రారంభించిన సీఈఓ ఎంవి రావు





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఆపద సమయంలో బంగారాన్ని బ్యాంకులో పెట్టుకొని త్వరగా డబ్బులు తీసుకునే కస్టమర్ల కోసం సువర్ణ అవకాశాన్ని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తుందని బ్యాంక్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఏంవి రావు అన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో నూతన గోల్డ్ లోన్ మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చే కస్టమర్ల సౌకర్యం కోసం దేశంలో మొదటిసారిగా అది తెలంగాణలోనీ వరంగల్ లో ప్రధమంగా ప్రారంభించడం జరిగిందని, ఈ అవకాశాన్ని బ్యాంకులో గోల్డ్ పెట్టుకునే కస్టమర్ లు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బ్యాంకు లో గోల్డ్ లోన్ కోసం వచ్చే కస్టమర్లు వెయిటింగ్ చేయకుండా .. అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరము వరంగల్ బస్టాండ్ ఏరియాలోని ఎం కె నాయుడు హొటల్లో బ్యాంకు కస్టమర్ల సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొని.. వివిధ పథకాలను ఈ సందర్భంగా ఆయన పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ లు వివేక్ కుమార్, ధారా సింగ్ నాయక్, రీజినల్ మేనేజర్ వి .కృష్ణమోహన్, బ్రాంచ్ మేనేజర్ గోపీనాయక్, మహిళా సంఘాల ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద.**

**జూట్ మార్క్ ఇండియా పథకం పై జూట్ ఉత్పత్తిదారులకు, ఎస్ హెచ్ జీ మహిళలకు అవగాహన సదస్సు.**

**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద అన్నారు. శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో గల ఎం.కె. నాయుడు హొటల్ లోని అపూర్వ హాల్ లో భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ సహకారంతో జాతీయ జనపనార బోర్డు ఆధ్వర్యంలో జూట్ మార్క్ ఇండియా పథకం పై స్వయం సహాయక గ్రూపు (ఎస్ హెచ్ జీ) మహిళలకు, జ్యూట్ ఉత్పత్తిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారత టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ టెక్స్టైల్ కమిటి హైదరాబాద్ ఇంచార్జి అధికారి కె.శిరీష అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన జనపనార ఉత్పత్తులు ప్రజల దినచర్యల్లో భాగం కావాలని అప్పుడే జనపనార ఉత్పత్తుల కు డిమాండ్ తో పాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని అన్నారు. జనపనారతో ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే పలు రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని ఈ దిశగా జూట్ ఉత్పత్తుల తయారిదారులు దృష్టి సారించి ఉత్పత్తులను పెంచాలని అన్నారు. జూట్ ఉత్పత్తులకు జూట్ బోర్డ్ లేబుల్ ఉంటే మార్కెట్లో డిమాండ్ తో పాటు మంచి ధర పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను జాతీయ జనపనార బోర్డు వారు అందించే అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనపనార వినియోగం ఇపుడిపుడే పెరుగుతుందని వీటి ఆవశ్యకత పై ప్రజల్లో మరింతగా అవగాహన రావాల్సిన అవసరం ఉందని ప్రజల అవసరాలతో పాటు ప్రస్తుత మార్కెటింగ్ కు అనుగుణంగా జనపనార ఉత్పత్తులు రావాలని ఈ దిశగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఉండాలని జనపనార ఉత్పత్తుల తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ లో తయారు అవుతున్న జూట్ ఉత్పత్తుల నైపుణ్యం చూస్తుంటే సరైన మార్కెటింగ్ ఉంటే వరంగల్ ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని జూట్ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పించేలా జనపనార బోర్డుతో పాటుగా టెక్స్ టైల్ కమిటి సహకారం తీసుకోవాలని,తయారీదారులు తమ జూట్ ఉత్పత్తులకు టెక్స్ టైల్ కమిటీ ద్వారా అమోదం పొందితే అట్టి ఉత్పత్తులకు బ్రాండింగ్ వస్తుందని తద్వారా సరైన మార్కెటింగ్ జరుగుతుందని జనపనార ఉత్పత్తులను తయారుచేయడం ఎంత ముఖ్యమో వాటికి సరైన మార్కెటింగ్ లభించడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ అన్నారు. పర్యావరణానికి ప్రమాదకరం గా పరిణమించే ప్లాస్టిక్ స్థానంలో జూట్ ఉత్పత్తుల వినియోగం పెరిగేలా జూట్ తయారీదారుల సంఖ్య పెరగాలని కలెక్టర్ అన్నారు.
వరంగల్ జిల్లాలో జనపనార ఉత్పత్తులు ప్రభుత్వ కార్యక్రమాల్లో, పథకాల్లో వినియోగించడం తో పాటుగా జూట్ ఉత్పత్తి దారులకు శిక్షణ, మార్కెటింగ్ కు జిల్లా పాలనా యంత్రాగం పూర్తిగా సహకరిస్తుందని కలెక్టర్ చెప్పారు. జూట్ మార్క్ ఇండియా పథకంపై స్వయం సహాయక మహిళ గ్రూపులు పూర్తిగా అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. జనపనార ఉత్పత్తులు, మార్కెటింగ్ తదితర అంశాలతో కూడిన జూట్ మార్క్ ఇండియా పథకంపై భారత ప్రభుత్వ టెక్స్టైల్ మంత్రిత్వశాఖ టెక్స్ టైల్ కమిటి అసిస్టెంట్ డైరెక్టర్ జె.నిశాంత్ మేత్రాస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వివిధ జనపనార ఉత్పత్తుల తో ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ అదనపు కలెక్టర్ తిలకించి తయారీ దారులను అభినందించారు.
ఈ సందర్భంగా జూట్ తో తయారుచేసి ప్రదర్శించిన పలు రకాల ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిశాంత్ జె. మెత్రాస్ అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యారావు, టెక్స్ టైల్ కమిటి క్వాలిటి అశ్యూరెన్స్ అధికారి సి. సతీష్ కుమార్, టెక్స్‌టైల్స్ కమిటీ ఇన్‌చార్జ్ . శిరీష , డిఆర్డిఓ కౌసల్యదేవి, జీ డబ్ల్యూఎం సి మెప్మా అధికారులు ఎస్ హెచ్ జీ బృందాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.



# కేలోత్ నరేష్‌ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల



**కారేపల్లి ప్రతినిధి సుమంత్**

సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామపంచాయతీ ఈట్య తండా గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో గాయలపలై ఒక చెయ్ ని కోల్పోయిన విషయం తెలుసుకొని కేలోత్ మంగీలాల్ కుమారు కేలోత్ నరేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల భరోసా ఇచ్చి ధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో బోడ రవి ఈసాల వెంకటేశ్వర్లు అజ్మీరా శంకర్ కేలోత్ మంగీలాల్ ధరావత్ నరేష్ లకవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంకిత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ట్రైనీ ఐ. పి. ఎస్ గా పని చేశారు. ప్రస్తుతం డీసీపీ గా వున్న రవీందర్ సిఐడి విభాగం ఎస్పీగా బదిలీ అయ్యారు.



# అర్ధరాత్రి డీజేలు నిర్వహిస్తు ప్రజల్ని ఇబ్బంది గురిజేస్తున్న డీజే లు సీజ్ చేసిన ఇంతేజార్ గంజ్ పోలీసులు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్, ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెళ్లిళ్లు ఊరేగింపుల పేరిట డీజే లు నడుపుతూ, శబ్ద కాలుష్యమే కాకుండా రోడ్డు వెంట వచ్చి పోయే వాహనాలకు ప్రజల ప్రయాణానికి ఆటంకం కలిగిస్తూ ఉండగా, గురువారం రాత్రి అనగా 6.3.2025 తెల్లవారితే 7.03.2025, మొత్తం 5 డీజేలను పోలీస్ స్టేషన్ కు తరలించి, వాటి యజమానుల డీజే ఆపరేటర్ల మీద కేసులు నమోదు చేయడం జరిగిందనీ. అంతేకాకుండా ఇక ముందు కూడా ఎవరైనా డీజేలు పెట్టినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తప్పవు అని తెలియజేయడం జరుగుతున్నది.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఎంపీ రవిచంద్ర



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళల భద్రత సంక్షేమం సాధికారత, చట్టసభలలో 33% శాతం రిజర్వేషన్స్ కల్పనకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు, దాడులను అరికట్టేందుకు షీటీమ్స్ ఏర్పాటు చేసి పకడ్బందీగా అమలుపర్చారన్నారు ఆడబిడ్డలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు,బాల్య వివాహాలను అరికట్టేందుకు పెద్ద సంఖ్యలో గురుకులాలను మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారని, విదేశాలలో విద్యనభ్యసించేందుకు గాను 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందజేశారని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మీ,షాదీ ముభారక్ పథకాలను ప్రవేశపెట్టి 1,00,116 రూపాయలను కేసీఆర్ ప్రభుత్వం ఉచితంగా అందజేయడం జరిగిందని వివరించారు. విద్యా, ఉద్యోగ రంగాలలో 33%రిజర్వేషన్స్ ను చిత్తశుద్ధితో అమలు చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ అసెంబ్లీలో కేసీఆర్ తీర్మానం చేయించమే కాక ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రమివ్వడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగి కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచారని ఆయన వివరించారు. పార్లమెంటులో ఓబీసీ బిల్లును ప్రవేశపెట్టి మహిళలతో పాటుగా చట్టసభలలో రిజర్వేషన్స్ అమలు పర్చాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.

